



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మంగళవారం 17 ఫిబ్రవరి 2026 పేజీలు 04

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


ప్రశాంతంగా మేయర్, చైర్మన్ల

## ఎంపిక ప్రక్రియ

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 1 నగరపాలక సంస్థ, 4 పురపాలక సంఘాలకు జరిగిన ఎన్నికలలో భాగంగా మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్‌తో కలిసి ఎంపిక ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు జరిగిన ఎన్నికలలో గెలుపొందిన కార్పొరేటర్లతో మంచిర్యాల పట్టణంలోని నగరపాలక సంస్థ కార్యాలయ హాల్ లో ఎన్నికల పరిశీలకులు కె. గంగాధర్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌ల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం మేయర్‌గా ధరణి మధుకర్, డిప్యూటీ మేయర్ గా చల్లా రమ్య లను ఎన్నుకున్నారని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, కమిషనర్ సంపత్ ల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించి చైర్ పర్సన్ గా దావ స్వాతి, వైస్ చైర్ పర్సన్‌గా రాగంశెట్టి సత్యనారాయణ లను ఎన్నుకున్నారని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో చెన్నూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం అనంతరం చైర్ పర్సన్‌గా పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్‌గా నాయకపు వినయ్ లను ఎన్నుకున్నారని తెలిపారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో లక్షెట్టిపేట మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం చైర్ పర్సన్‌గా దొంత అంజలి, వైస్ చైర్ పర్సన్‌గా మోతుకూరి రాజేశ్వరిలను ఎన్నుకున్నారని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వార్డులకు ఎన్నికలు జరగగా సోమవారం రోజు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో కోరం లేక ప్రమాణ స్వీకారం, చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక ప్రక్రియను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను జిల్లాలో అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఆటల్లో

## జిల్లా పేరు నిలబెట్టాలి

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 16,సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్ ప్రాంగణంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు బయలుదేరిన విద్యార్థుల బస్సును కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శారీరక, మానసిక వైకల్యాలను అధిగమించి క్రీడల్లో రాణించడం అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థిలో ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, దానిని వెలికితీసి పట్టుదలతో శ్రమిస్తే ఉన్నత ఫలితాలు సాధ్యమని తెలిపారు. క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని జిల్లాకు పతకాలు సాధించాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు రఘు రమణ, షుజాత్ ఖాన్, ఇతర అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్ పదవులు దక్కించుకున్న కాంగ్రెస్

**- పంతం నెగ్గించుకున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్- చైర్ పర్సన్‌గా దావ స్వాతి,వైస్ చైర్మెన్ రాగంషెట్టి సత్యనారాయణ.**

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ ఛైర్మెన్ పదవులను ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీనే కైవసం చేసుకుంది. గత ఐదు రోజుల క్రితం క్యాంపుకు వెళ్లిన కాంగ్రెస్ 14, స్వతంత్రులు 5, బీజేపీ1, ఎక్స్ ఆఫీసియో సభ్యుడు ఎమ్మెల్యే గడ్డం వినోద్ మొత్తం 21 మంది సోమవారం ఉదయం 10:45 గంటలకు ప్రత్యేక బస్సు ద్వారా బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. మున్సిపల్ ఎన్నికల అధికారి బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మున్సిపల్ కమీషనర్ సంపత్ రెడ్డి 11 గంటలకు మున్సిపల్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. చైర్ పర్సన్ గా 7వ వార్డు కౌన్సిలర్ దావ స్వాతి రమేష్ బాబు, వైస్ ఛైర్మెన్ గా 17వ వార్డు కౌన్సిలర్ రాగంశెట్టి సత్య నారాయణ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. సభకు హాజరైన ఎక్స్ అఫిషియో సభ్యునితో పాటు 20 కౌన్సిల్ సభ్యులు చేతులు లేపి చైర్ పర్సన్ గా దావ స్వాతి పేరును ప్రతిపాదించగా సభ్యులు ఏక గ్రీవంగా మద్దత్తు తెలిపారు. దీంతో ఎన్నికల అధికారి మనోజ్ చైర్ పర్సన్ గా దావ స్వాతి, వైస్ ఛైర్మెన్ గా రాగం శెట్టి సత్యనారాయణ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. చైర్మెన్, వైస్ చైర్మెన్ గా ఎన్నికైన దావస్వాతి, రాగం షెట్టి సత్యనారాయణలకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వినోద్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌లు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు చేరుకున్నారు. ఈ ర్యాలీలో టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గట్టు మురళీధర్ రావు, మాధవరపు నర్సింగరావు, రుద్రబట్ల సంతోష్, కార్కూరి రాంచందర్, సింగతి సత్యనారాయణ పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి బెల్లంపల్లి అభివృద్ధి కి సమిష్టి గా కృషి చేస్తా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

మున్సిపల్ కొత్త పాలక వర్గంతో కలిసి సమిష్టిగా బెల్లంపల్లి పట్టణ అభివృద్దికి సమిష్టిగా కృషి చేస్తామని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు. ఛైర్ పర్సన్, వైస్ ఛైర్మెన్ లతో కలిసి ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన పాలక వర్గాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద కు తీసుకు వెళ్లి బెల్లంపల్లి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బెల్లంపల్లి పట్టణంలో రానున్న రోజుల్లో అత్యధిక నిధులు తీసుకు వచ్చి పట్టణ అభివృద్ధికి పాటు పడుతానన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి, వైస్ చైర్మెన్ రాగం శెట్టి సత్య నారాయణ, టౌన్ కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్లు చింతల వసంత,నిచ్చకోల వంశీకృష్ణ, దీకొండ పద్మ, మత్త మారి రాయమల్లు, ఎండీ నిజాముద్దీన్, కంకటి ప్రణిత, గాలి సుమలత, ఇప్ప కుమార స్వామి, పోలు ఉమాదేవి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా బెల్లంపల్లి ఏసిపి ఏ. రవికుమార్, రూరల్ ఇన్స్పెక్టర్ హనూక్, బెల్లంపల్లి టూ టౌన్, 3 టౌన్ ఎస్ఐ లు చిలుముల కిరణ్ కుమార్, బి. రామకృష్ణలతో కలిసి భారీ బందోబస్తు నిర్వహించారు.





## మంచినీళ్ల కష్టాలపై పోరాడిన గురుకులం విద్యార్థినిలు

**తిర్యాణి ,సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండలం చింతపల్లి పంచాయతీలోని గురుకులంలో మంచినీటి ఏద్దడితో గురుకులంలో పిల్లలకి చాలా ఇబ్బంది ఎదురవుతుంది కనీస అవసరాలకి రోజు వారి కాలకృత్యాలకి, స్నానాలు చేయడానికి కూడా నీరు లేదంటే వారి ఇబ్బంది ఎలా ఉందో పాపం ఆడపిల్లలు ఎంత కష్టాలు పడుతున్నారో అర్థమవుతుంది గురుకులంలో సీటు వచ్చిందంటే పిల్లల తల్లిదండ్రులు చాలా సంతోషపడతారు కానీ దానికి విరుద్ధంగా ఉంది తిర్యాణి గురుకుల పరిస్థితి గురుకులం స్థాపించినప్పటి నుండి ఇక్కడ మంచినీటి సమస్య ఉంది ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన గురుకులంలో మంచినీటి సమస్య మాత్రం తీరడం లేదు. ( మిగితా...2లో )

## ఉద్రిక్తలనడుమ ఎన్నిక వాయిదా



**రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నికల ప్రక్రియ సోమవారం 11 గంటలకు స్థానిక మున్సిపల్ పురపాలక సంఘం కార్యాలయంలో జరగాల్సి ఉండగా ఉద్రిక్త పరిస్థితుల మధ్య మంగళవారానికి వాయిదా వేయడం జరిగింది. ఈనెల 11వ తేదీన జరిగిన మున్సిపల్ సాధారణ ఎన్నికలలో బీఆర్ఎస్, సిపిఐ పార్టీ కలిసి పోటీ చేయడం జరిగింది, 22 స్థానాలకు గాను బీఆర్ఎస్ 10 స్థానాలు సిపిఐ 4 స్థానాలు గెలుచుకోగా.. అధికార కాంగ్రెస్ పార్టీ కేవలం 7 స్థానాలు గెలువగా కాంగ్రెస్ రెబల్ గా గెలుపొందిన ఇండిపెండెంట్ అభ్యర్థి గుర్రం శ్రీనివాస్ కాంగ్రెస్ కండువా ధరించిన విషయం తెలిసింది. ఈ ఎన్నికల ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహించిన మందమర్రి ఎమ్మార్వో సతీష్ మాట్లాడుతూ.. మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయంలో 11 గంటలకు వార్డు కౌన్సిలర్లచే ప్రమాణస్వీకారం 12:30 కు చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్ నిర్వహించాల్సి ఉండగా ఎన్నిక కాబడ్డ నూతన వార్డు సభ్యులు సరైన సమయం లో రానందున చైర్ పర్సన్ ఎన్నికను 17వ తేదీ మంగళవారానికి వాయిదా వేస్తున్నట్టుగా తెలిపారు.

# ప్రశాంతంగా ఆసిఫాబాద్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కే హరిత

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రశాంతంగా ఆసిఫాబాద్ మున్సిపాలిటి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక, ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించినట్టు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం సమీకృత కలెక్ట రేట్ భవన సముదాయం లోని సమావేశ మందిరం నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ , వైస్ చైర్మన్ ఎన్నిక, ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్



కే హరిత, ఎస్ పి నితికా పంత్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం డెవిడ్‌తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ ఆసిఫాబాద్ మున్సిపాలిటి లోని చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎల్లాంటి అవాంచ నియ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్య క్రమములో శాఖల అధికారులు, తదీ తరులు సంబందిత పాల్గొన్నారు.

## మంచినీళ్ల కష్టాలపై పోరాడిన గురుకులం విద్యార్థినిలు

**మొదటి పేజీ తరువాయి...**

గత రెండు రోజుల నుండి ఈ సమస్య తీవ్రతీ అవడంతో పిల్లలు ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లిన కూడా పట్టినట్టుగా ఉండడంతో పిల్లలు మండుటెండను సైతం లెక్కచేయకుండా సుమారు 5 గంటలపాటు మంచినీటి బకెట్లతో



వినూత్నంగా తిర్యానీ కొమురం మీ చౌరస్తాయందు బైఠాయించి ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఎమ్మార్వో శ్రీనివాస్, ఎం పి డి ఓ మల్లికార్జున్, ఏ ఎస్ ఐ నారాయణ పిల్లలకి ఎంత సర్ది చెప్పినా కూడా పై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని బుజ్జగించిన కూడా పిల్లలు వినకపోవడంతో చివరికి జిల్లా స్థాయి అధికారి డి. సి ఓ రమ్య క్రిష్ణ వొచ్చి రెండు రోజుల్లో మీ సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడంతో విద్యార్థినిలు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు మద్దతూ గా పలు సంఘాల నాయకులు వారికి మద్దతు తెలిపారు.

## ఎల్లూరు చెరువులో విషప్రయోగం,26 పక్షుల మృతి, నలుగురు రిమాండ్

**పెంచికల్ పేట్, పిబ్రవరి, సూర్య మేజర్ న్యూస్ :**

కొముురభీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలంలోని బొక్కివాగు ఎల్లూర్ (ప్రాజెక్టు)చెరువులో అటవీ పక్షులను చంపిన నలుగురిని ఆటవీ శాఖ ఆధికారులు అరెస్టు చేసి సోమవారం రిమాండుకు తరలించారు. అధికారుల వివరాల ప్రకారం ఈ నేల 14తారీఖున కాగజనగర్ మండలంలోని నజ్రుల్ నగర్ చెందిన నలుగురు వ్యక్తులు లోడపల్లి గ్రామానికి పని నిమిత్తం వాస్తున్నారు.వీరి పై అనుమాదాస్పదంగా ఉండడంతోపక్క సమాచారం మేరకు అటవీ అధికారులు వారి వద్దన ఉన్న సంచులను తనిఖీ చేయగా చనిపోయిన 26పక్షులు లభించాయి.అందులో 19విదేశీ వలస పక్షులు ఉన్నాయి.వీటిని



పశు వైద్యధికారి రాకేష్ ఆధ్వర్యంలో పరీక్షలు చేయగా విష ప్రయోగం జరిపినట్లు నిర్ధారించారు.పక్షులపై విష ప్రయోగం చేసిన నజ్రుల నగర్ కు చెందిన ప్రోకాష్ సర్కార్, కుశల్ మండల్, తుషార్ డేయ్, తరఫ్దర్ సంజిత్ లపై వన్యాప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం నలుగురి పై కేసు నమోదు చేసి సిర్పూర్ కోర్టులో హాజరుపర్చరు. నిందితులకు 14రోజులు రిమండు విధించినట్లు తెలిపారు.యఫ్ఆర్వో అనిల్ కుమార్ మాట్లాడుతూ వన్య ప్రాణులను చంపటం, వాటిని తినడం, విక్రహించడం నేరమాని, కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.కేసు దర్యాప్తు కొనసాగుతుందన్నారు. కేసు చేదనలో యఫ్ఎస్వో జగన్ మోహన్ గౌడ్, యఫ్ బివోలు సతీష్, సంగదీప్, లచ్చన్న, మనోహర్, డ్రైవర్ వాజిద్ ఉన్నారు.

## తెలంగాణ జాగృతిలో చేరిన మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్య కుమారుడు మనోహర్.

**కాగజ్నగర్, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్ :**

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, దివంగత సిర్పూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కావేటి సమయ్య కుమారుడు కావేటి మనోహర్ కుమార్ దంపతులు తెలంగాణ జాగృతిలో చేరారు. సోమవారం నాడు మనోహర్ కుమార్ కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు ఆయన సతీమణి కావేటి సబిత, అనుచరులు కూడా జాగృతిలో చేరారు.ఈ సందర్భంగా కావేటి మనోహర్ మాట్లాడుతూ.... తెలంగాణ జాగృతిలో చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. ముఖ్యంగా సామాజిక తెలంగాణ, సామాజిక న్యాయం సాధన కోసం పోరాటం చేస్తున్న కల్వకుంట్ల కవిత కి మద్దతునివ్వడం కోసం జాగృతిలో చేరానని స్పష్టం చేశారు. తెలంగాణలో అన్ని వర్గాల అభివృద్ధి కవిత తోనే సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నూతన రాజకీయ పంథాను అవలంబిస్తూ యువతకు ప్రాధాన్యత ఇస్తున్న కవిత కి ప్రజల్లో మరింత ఆధరణ లభిస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణ జాగృతిని బలోపేతం చేయడానికి తాను పని చేస్తామని వారు స్పష్టం చేశారు.



## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఆటల పోటీలు

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాధికారి దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాధికారి దీపక్ తివారి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం నుండి ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు హైదరాబాద్ లో జరగనున్న ఆటల పోటీలకు హాజరయ్యేందుకు వెళ్ళుటకు వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ



సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ లో జరగనున్న ఇండోర్, అవుట్ డోర్ ఆటల పోటీలలో జిల్లా నుండి ప్రత్యేక అవసరాలు గల పిల్లలు హాజరవుతున్నారని తెలిపారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పథకాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల స్పోర్ట్స్ ఇన్చార్జి శాంతి కుమార్, ఐ ఈ ఆర్ పి లు సతీష్, సుజాత, రమణ, ప్రత్యేక విద్యావేత్త మహేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేలాది భక్తుల రాకతో కిటకిటలాడిన ముసలమ్మ గుట్ట.

**చింతలమానేపల్లి, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం పరిధిలోని కర్జవెల్లి గ్రామ అటవీ ప్రాంతంలో వెలసిన అతి పురాతన ముసలమ్మ గుట్ట శివాలయం ఈసారి శివరాత్రి సందర్భంగా భక్తుల సందడితో అరణ్యమే కుంభకోణంగా మారింది. స్వయంభూగా వెలిసిన పరమేశ్వరుని దర్శనం కోసం వేలాదిగా భక్తులు తరలిరావడంతో శివరాత్రి జాతర అంగరంగ వైభవంగా జరిగింది.ఆదివారం ఉదయాన్నే అభిషేకాలు, రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, దీపారాధనలతో ఆలయ ప్రాంగణం పులకించిపోయింది. అటవీ నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ “ఓం నమః శివాయ”, “హర హర మహాదేవ” అనే నామస్మరణలతో పరిసరాలు మార్మోగాయి.సంప్రదాయబద్ధంగా నిర్వహించిన పాపన్ పేట్ వారిచే శారద కళ బృందంచే భాగవతం, రాత్రి జాగరణ, భజనలు, శివపార్వతి కల్యాణ ఘట్టం భక్తులను ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. అనేక మంది భక్తులు ఉపవాస దీక్షతో కొండ ఎక్కి స్వామివారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించారు. తమ కుటుంబాలకు శాంతి, ఆరోగ్యం, పంటలకు మంచి ఫలితం కలగాలని శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం రాత్రి మంచిర్యాలకు చెందిన శివ ఈవెంట్స్ బృందం ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు యువతను ఆకట్టుకున్నాయి. అటవీ మధ్య ఉన్నప్పటికీ చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో జాతరకు హాజరయ్యారు. విద్యుత్, రహదారి వంటి వసతులు పరిమితంగా ఉన్నా, శివభక్తి ముందు అవి అడ్డంకిగా నిలవకపోవడం విశేషంగా కనిపించింది. అనంతరం దాతల విరాళాలతో కమిటీ సభ్యులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.శివరాత్రి జాతర సందర్భంగా పూజా కార్యక్రమాలు, భక్తుల కోలాహలం ముసలమ్మ గుట్ట శివాలయానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. తరతరాలుగా కొనసాగుతున్న ఈ జాతర గ్రామ ప్రజలకే కాకుండా సమీప మండలాలకు కూడా ఆధ్యాత్మిక పండుగగా మారింది.ప్రాచీనత, భక్తి భావం, ప్రకృతి సౌందర్యం సమ్మేళనమైన ముసలమ్మ గుట్ట శివాలయంలో శివరాత్రి జాతర శివభక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే వేడుకగా మారిందని భక్తులు అభిప్రాయపడుతున్నారు.

## ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మెన్ గా బండారి అనూష

## - వైస్ చైర్మెన్ గా మహమ్మద్ రోహిత్

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 16,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ గా ఇండిపెండెంట్ అభ్యర్థిని అనూష బండారి మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎంఐఎం, ఇండిపెండెంట్ లు మొత్తం 27 కౌన్సిల్ మెంబర్లు ఓటు హక్కు వినియోగించి..45 వ వార్డు కౌన్సిలర్ అనూష ను మున్సిపల్ చైర్మన్ గా






ఎన్నుకున్నారు. దీంతో అదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ ఉత్కంఠకు తెర వీడింది. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ 21/కాంగ్రెస్ 11 వార్డులలో విజయం సాధించగా అధికార కాంగ్రెస్ పార్టీ.. తమ పార్టీ నుండి గెలిచిన వార్డు సభ్యులు 11 మందితో కలిసి,ఎంఐఎం 6 గురు,స్వతంత్ర అభ్యర్థులు 4 గురు, బి.ఆర్.ఎస్.నుండి గెలిచిన 6 గురు వార్డు సభ్యులు స్వతంత్ర అభ్యర్థి అయిన బండారి అనూషకు మద్దతు ఇవ్వడంతో ఆమె మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యారు.. వైస్ చైర్మన్‌గా ఏఐఎంఐఎం పార్టీ నుండి గెలిచిన వార్డు కౌన్సిలర్ మొహమ్మద్ రోహిత్ ఎన్నికయ్యారు.

## మానవత్వం చాటుకున్న ఉట్నూర్ సర్పంచ్ అనిత శ్రీనివాస్ జాదవ్

**ఉట్నూర్ ,సూర్య మేజర్ న్యూస్:**

నిరుపేద కుటుంబానికి చెందిన ఆత్రం భీమ్ రావు అనారోగ్యం తో మృతి చెందిన ఆత్రం భీమ్ రావు అంతక్రియలు దగ్గరుండి చేయించిన ఉట్నూర్ సర్పంచ్ అనిత శ్రీనివాస్ జాదవ్. ఉట్నూర్ గ్రామ పంచాయతీ కి చెందిన ఒక నిరుపేద కుటుంబం హర్కాపూర్ రోడ్డు పక్కన ఒక చిన్న గుడిసెలో ఆత్రం భీమ్ రావు నివాసముంటున్నారు.భీమ్ రావు కి భార్య ఒక మతి స్థిమితం లేని కూతురు ఉంది.గత కొంత కాలంగా అనారోగ్యం తో బాధపడుతున్న భీమ్ రావు ఈ రోజు ఉదయం 10 గంటలకి మరణించడం జరిగింది.బంధువులు చుట్టూ పక్కల వారు ఎవరు రాక దిక్కుతోచని స్థితిలో భార్య కూతురు ఉన్నారు.విషయం తెలుసుకున్న సర్పంచ్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గ్రామ పంచాయతీ సిబ్బంది తో వెళ్ళి దగ్గరుండి అంత్యక్రియలు చేయడం జరిగింది.మరియు వారికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.



### ఆసిఫాబాద్ మున్సిపాలిటీ

# బిఆర్ఎస్ కైవసం

## - చక్రం తిప్పిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి

## - చైర్మెన్ గా ఆకాష్, వైస్ చైర్మన్ గా ఎండీ అహ్మద్

**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్ తొలి మున్సిపాలిటీ పీఠాన్ని టిఆర్ఎస్ కైవసం చేసుకుంది , జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో ఆర్డీఓ లోకేశ్వరావు ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు. మొత్తం ఇరవై మంది కౌన్సిలర్ లు గెలుపొందగా వీరిలో తొమ్మిది మంది టిఆర్ఎస్ అభ్యర్థులు, ఏడుగురు కాంగ్రెస్ అభ్యర్థులు , నలుగురు స్వతంత్రులు గెలుపొందారు. ముందుగా గెలుపొందిన కౌన్సిలర్ ల చేత ప్రమాణస్వీకారం చేయించారు అనంతరం చైర్మెన్, వైస్ చైర్మన్ ల ఎన్నికను ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ చైర్మెన్ అభ్యర్థిగా అబ్దుల్లా, బిఆర్ఎస్ నుండి ఆకాష్ ల పేర్లను పార్టీ అధిష్టానాలు ఎన్నికల అధికారికి అందించగా మొదటగా కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్లా పేరును కృష్ణమ్మ బలపరచగా పుష్పలత ప్రతిపాదించారు. వీరికి కాంగ్రెస్ పార్టీ నుండి ఆరు గురు,



స్వతంత్రులు నలుగురు మొత్తం పది మంది కౌన్సిలర్‌లు చేతులు ఎంతగా, బిఆర్ఎస్ అభ్యర్థి ఆకాష్ ను బాలకృష్ణ ప్రతిపాదించగా, ఎండీ అహ్మద్ బలపరచారు. వీరికి తొమ్మిది మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు, ఒక్క కాంగ్రెస్ కౌన్సిలర్ గుండా స్నేహ, ఎంఎల్ఏ కోవ లక్ష్మి తో కలసి మొత్తం పదకొండు మంది చేతులు లేపటంతో ఎన్నికల అధికారి మెంగ్రే ఆకాష్ ను చైర్మెన్ గా ప్రకటించారు. అనంతరం వైస్ చైర్మెన్ గా కాంగ్రెస్ పార్టీ నుండి పుష్పలత పేరును ప్రకటించగా వీరికి పది మంది కౌన్సిలర్ లు చేతులు ఎత్తగా, బిఆర్ఎస్ నుండి ఎండీ అహ్మద్ ను ప్రకటించడంతో వీరికి పదకొండు మంది కౌన్సిలర్ లు చేతులు ఎత్తడం తో ఎండీ అహ్మద్ ను వైస్ చైర్మెన్ గా ప్రకటించారు. అనంతరం ఎన్నికల అధికారి చైర్మెన్ గా మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ గా ఎండీ అహ్మద్ లను ప్రకటించి వారి చేత ప్రమాణస్వీకారం చేయించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఏఎస్పీ చిత్తరంజన్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఘనంగా వీర్లగుట్టపై శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**జన్నారం, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల కేంద్రంలో గల వీర్లగుట్టపై వెలసిన శ్రీ కేతేశ్వర కంకలమ్మ శివాలయం ప్రాంగణంలో సోమవారం అంగరంగ వైభవంగా వేద బ్రాహ్మణులచే ఘనంగా శివ పార్వతుల కల్యాణం భాజా భజంత్రీల మధ్య



పూజారి భూమయ్య శివపార్వతులకు కళ్యాణం నిర్వహించారు. కల్యాణోత్సవంలో భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ ఎమ్మార్ నర్సింగరావు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ శివపార్వతుల కళ్యాణ వేడుకల్లో గౌరవ అధ్యక్షులు చిలువేరి నర్సయ్య, ఉపాధ్యక్షులు పర్ల కనకయ్య, కోశాధికారి పిల్లి మల్లయ్య, ఆలయ కమిటీ సభ్యులు సూరనేని కొండయ్య, పోతు సురేష్, పోతు రమణ, మదిరే సతీష్, నగురు మహేందర్, పిల్లి అంజయ్య, కోడిజుట్టు రాజన్న, నగురు సతీష్, నగురు నరేష్, సంద కృష్ణ, మహేంద్రులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి పారవశ్యంతో ముగిసిన మహాశివరాత్రి వేడుకలు

## - వైభవంగా ఉమా శంకరుల కళ్యాణం

**లోకేశ్వరం,సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని లోకేశ్వరాలయంలో మహాశివరాత్రి వేడుకలు ఆలయ ఉత్సవసమితి,గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో వేద పండితులు బ్రహ్మశ్రీ సంతోష్ కుమార్ జోషి బృందం వారి కరకమలములచే 3రోజులపాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం రాత్రి 8 గంటలకు ఉమాశంకరుల కళ్యాణం నేపథ్యంలో ఎదుర్కోళు ్ళ,కళ్యాణం ముత్యాల తలంబ్రాలు,అప్పగింతలు,వైభవంగా జరిగింది. సోమవారం ఉదయం నుండి ప్రాతఃకాల సుప్రభాతం,పూజ అభిషేకం,అలంకారం స్థాపిత దేవతా హోమాలు,జయాదులు,బలిహారము,పూర్ణాహుతి,త్రిశూల స్నానం,తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా ప్రోగ్రాం కళాకారులతోపాటు కొందరు స్థానికులు,ఆలపించిన భక్తి పాటలు,చిన్నారులు చేసిన భరత నాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం సాయంత్రం 5,గంటలకు గ్రామంలో ప్రధాన వీధులగుండా రథోత్సవం,7,గంటలకు కుంకుమార్చన,ప్రదోష పూజ,ఏకాంతసేవ,ధ్వజారోహణం,ఆశీర్వచనం,పండిత సన్మానం,లతో పాటు భక్తులకు ప్రసాద వితరణ,కార్యక్రమాలు కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక భక్తులే కాకుండా చుట్టుపక్క గ్రామాల భక్తులు అధికసంఖ్యలో పాల్గొని గౌరీ-గంగాధరుల కృపకు పాత్రులయ్యారు.

### ఆలయాన్ని దర్శించుకున్న డాక్టర్ దేవేందర్ రెడ్డి.

శివరాత్రి ఉత్సవాలలో నిర్మల్ జిల్లా ప్రజలకు విశేష సేవలందిస్తున్న లోకేశ్వరం మండల వాసి,దేవేందర్ రెడ్డి మల్టీస్పెషలిస్టు యజమాని డాక్టర్ దేవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ,గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి వేద పండితులచే ఆశీర్వచనాలు,తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అన్నదానం చేసిన శ్రీ శివ రాజయోగి కృష్ణ స్వామిజీ

స్థానిక లోకేశ్వరానికి చెందిన గురువులు శ్రీ శివరాజు యోగి కృష్ణ స్వామీజీ సుమారు 1,50,వేల రూపాయల ఖర్చుతో భక్తులకు రుచికరమైన వంటకాలతో అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా భక్తులు వచ్చి ఉపవాస దీక్షలను విరమించారు.

### యువత చెడు అలవాట్లకు నాంది పలకాలి- సంతోష్ జోషి

విదేశీ ఆహారపు అలవాట్లు,దుస్తులు,అలంకరణ మోజులో రోజురోజుకు కనుమరుగైపోతున్న హిందూవుల సనాతన ధర్మం, ఆచారాలు,సంస్కృతి,సాంప్రదాయాలు కాపాడాల్సిన బాధ్యత యువతదేనని మార్పు వారితోనే సాధ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు.ముఖ్యంగా తమ సంతానం ప్రయోజకుల అవ్వాలని అష్ట కష్టాలు పడి చదివిస్తున్న తల్లిదండ్రులపై కనీస బాధ్యత లేకుండా సోషల్ మీడియా,సినిమాల మోజులో పడి ఒకరిని చూసి ఒకరు పబ్జి,ఫ్రీ ఫైర్,ఆన్లైన్ బెట్టింగ్,లకు పాల్పడడం.మద్యం,గుట్కాలు, గంజాయి,సిగరెట్ తాగడం, తదితరాలు మానేసి చదువుపై దృష్టి సారించి చెడు అలవాట్లకు నాందిపలకాలని,ఒకరిని చూసి ఒకరు ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేలా కార్యచరణ రూపొందించుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధార్వాడీ కపిల్,ఉప సర్పంచ్ఆ ఫణిల్ రావు, ఆలయ కమిటీ సభ్యులు రామారావు, భోజన్న,సంటెన్నోళ్ల గంగాధర్,మురళి, సుభాష్ రెడ్డి,వీడీసీ పెద్దలు గంగాధర్,నాగేష్,వేదపండితులు రమేష్,వామనరావు,కటరమణ,శ్రావణ్, అములు,పోలీస్ సిబ్బంది,ఆయా గ్రామాల భక్తులు,యువతీ,యువకులు పిల్లలు,పెద్దలు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



## ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీలు,క్యాలెండరు ఆవిష్కరణ

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 16,సూర్య మేజర్ న్యూస్ :** మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రాష్ట్ర హెల్త్ ఎడ్యుకేషన్, మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ కు చెందిన డైరీలు,క్యాలెండర్లను ఆవిష్కరించిన జిల్లా వైద్య



ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో అవగాహన కార్యక్రమాల కోసం హెల్త్ ఎడ్యుకేషన్ కల్పించడంలో హెల్త్ ఎడ్యుకేషన్, మీడియా ఆఫీసర్లు ముందుండాలని కోరారు.అదే విధంగా అన్ని కార్యక్రమాలు, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు జిల్లాలో జరుగుతున్న మీటింగ్లలో హెల్త్ ఎడ్యుకేటర్లు జిల్లా మాస్ మీడియా తరపున పాల్గొని,ప్రజలకు అవగాహన కలిగించాలని కోరారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారము, జిల్లాలో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిల్ కుమార్, ఆఫీస్ సంచాలకులు విశ్వేశ్వర్ రెడ్డి, సిహెచ్ ఓలు నాందేవ్, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, అల్లాడి శ్రీనివాస్,పద్మ, డి పి హెచ్ ఎన్, సుమన్, సురేందర్, దామోదర్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్కా వెంకటేశ్వర్ పాలుగోన్నారు.

## క్రికెట్ పోటీలలో విజేతగా నిలిచిన చించోలి రాయల్ కింగ్స్ టీం

**సారంగాపూర్,సూర్య మేజర్ న్యూస్** మహాశివరాత్రి పురస్కరించుకొని మండలంలోని మలక్ చించోలి గ్రామంలో నిర్వహించిన సీసీయల్ 3 లో 8 జట్లు పాల్గొనగా విజేత గా షేక్ రహీం కెప్టెన్ వ్యవహరించిన చించోలి రాయల్ కింగ్స్ జట్టు విజేత గా నిలిచింది.చివర వరకు ఉత్కంఠ గా కొనసాగిన మ్యాచ్ లో చించోలి రాయల్ కింగ్స్ విజేతగా నిలిచి మొదటి బహుమతిని దక్కించుకున్నారు.కొత్తూరు కార్తీక్ కెప్టెన్ గా వ్యవహరించిన మల్లన్న రైజర్స్ జట్టు కు రెండవ బహుమతి,షేక్ కైసర్ కెప్టెన్ గా వ్యవహరించిన మల్లన్న విన్నర్స్ జట్టు తృతీయ బహుమతిని గెలుచుకున్నారు.విజేతగా నిలిచిన జట్లను క్రీడా అభిమానులు,గ్రామస్తులు అభినందించారు

## వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి 16,సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని గుంట్లపేట గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో జీపీ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ను ఎస్సై అనిల్ కుమార్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడలలో ముందుండాలని దీనితో పాటు విద్యలోను ముందుండాలన్నారు. మొదటి మ్యాచ్లో పోతేపల్లి గుంట్లపేట జట్ల పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్కేజీ సంఘ ఉమ్మడి ఆదిలాబాద్ డైరెక్టర్ హేమతేజ సర్పంచ్ లు దుర్గం పోషన్న,చౌదరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ చిన్నయ్య, మాజీ సర్పంచ్ ఉపాసి సంజీవ్, నాయకులు బండి వెంకటాచలం, ఎస్కె బాబు, మహేష్, తిరుపతి, భీమయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రాజరాజేశ్వర ఆలయం లో కుంకుమర్చన పూజలు



**కడెం. సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని లింగాపూర్ గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ఆలయంలో మహిళలతో కుంకుమార్చన పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు మంగళ హారతులతో ఆలయానికి వచ్చి కుంకుమార్చన పూజల్లో పాల్గొని శివపర్వతులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడెం ఎస్ఐ సాయికిరణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శివరాత్రి వేళ అద్భుతం.. ఆలయంలో నాగుపాము దర్శనం

**దస్తురాబాద్, ఫిబ్రవరి 16,సూర్య మేజర్ న్యూస్ :** మండలంలోని గొడిసెర్యాల శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఏటా శివరాత్రి వేళ దర్శనమిచ్చే నాగసర్పం, ఈ ఏడాది



కూడా ఆలయ ప్రాంగణంలో ప్రత్యక్షమై భక్తులకు కనువిందు చేసింది. ఈ విశేష ఘట్టాన్ని తిలకించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. నాగేంద్రునికి మొక్కులు చెల్లించుకున్న అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### మున్సిపాల్ చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేసిన తొలి మహిళ

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 16, సూర్య మేజర్ న్యూస్ :

మున్సిపల్ పాలక వర్గం ప్రమాణ స్వీకారంలో ఇద్దరూ మహిళలకే , వైస్ చైర్ పర్సన్ పదవులు కట్టబెట్టి అందరినీ హౌరా అనిపించారు. లక్షెట్టిపేట మున్సిపాల్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ గా విజయం సాధించిన తొలి మహిళలుగా వీళ్లు గుర్తింపు పొందారు.మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డ్ లుండగా 11 కాంగ్రెస్, 3 బీ ఆర్ ఎస్, 1 బీజేపీ గెలుపొందాయి. సంపూర్ణ మెజారిటీ ఉండటంతో మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమీషనర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉదయం వార్డ్ కౌన్సిలర్స్, మధ్యాహ్నం చైర్మన్, వైస్ చైర్మన్ ల ప్రమాణ స్వీకారం సంప్రదాయబద్ధశీగా జరిగింది.1 వ వార్డ్ నుంచి కౌన్సిలర్ సిద్ధార్థ, 2 వ వార్డ్ నుంచి చైర్ పర్సన్ గా దొంత అంజలి, 3 వ వార్డ్ పెట్టెం తిరుపతి (బీ ఆర్ ఎస్ ), 4 వ వార్డ్ నుంచి వైస్ చైర్మన్ గా మోత్కూరి రాజేశ్వరి, 5 వ వార్డ్ శనిగారపు చిన్నయ్య, 6 వ వార్డ్ తోట సువర్ణ, 7వ వార్డ్ రాజేంద్ర ప్రసాద్, 8 వ వార్డ్ జమున(బీ ఆర్ ఎస్ ), 9 వ వార్డ్ రాజలింగయ్య , 10 వ వార్డ్ పెండెం పద్మ, 11 వ వార్డ్ సూరం చంద్రమౌళి, 12 వ వార్డ్ పర్వీన్ సుల్తానా, 13వ వార్డ్ బిరుదుల సత్యనారాయణ, 14 వ వార్డ్ మైలారపు సుధాకర్(బీ ఆర్ ఎస్ ), 15 వ వార్డ్ గోప సుజాత లు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు.

